నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

మంగళవారం 20 జూన్ 2023
TUESDAY, JUNE 20, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES

# దేశానికే రోల్ మోడల్

- ఆకుపచ్చ తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ .. 2లో

అంతర్గాం: మొక్కనాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్, చిత్రంలో కలెక్టర్ సంగీత సత్యనారాయణ



# హరితహారం దేశానికే ఆదర్శం

- నాటిన ప్రతి మొక్కనూ కాపాడాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- కాల్వశ్రీరాంపూర్‌లో హరితోత్సవం

.. 2లో

కాల్వశ్రీరాంపూర్: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి





# పచ్చని పండుగ

- ఊరూరా ఘనంగా హరితోత్సవం • ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు
- మొక్కలు నాటి నీళ్లు పోసిన ప్రముఖులు
- కుందనపల్లిలో పాల్గొన్న ఎమ్మెల్యే చందర్, కలెక్టర్ సంగీతా సత్యనారాయణ
- పెద్దపల్లి నియోజకవర్గంలో హాజరైన ఎమ్మెల్యే దాసరి

.. 8లో

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లెలు, పట్టణాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే స్థలాల్లో ముగ్గులు వేసి అందంగా ముస్తాబు చేశారు. ప్రముఖులు పాల్గొని మొక్కలు నాటి, నీళ్లు పోశారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఏటా విజయవంతంగా నిర్వహిస్తుండడంతో పచ్చదనం పెరిగిందని ఈ సందర్భంగా వారు వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని పిలుపునిచ్చారు. కాగా, అంతర్గాం మండలం కుందనపల్లిలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కలెక్టర్ డాక్టర్ సర్వే సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి మండలం పెద్దకల్వల, కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల్లో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మంథని మండలం సిరిపురంలో కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు.

- పెద్దపల్లి, జూన్ 19(నమస్తే తెలంగాణ)

# సకల వసతుల సర్కారు విద్య




## విద్యారంగంలో విప్లవం

- స్వరాష్ట్రంలో రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి
- ఎడ్యుకేషన్ హబ్‌గా ఉమ్మడి జిల్లా
- జిల్లాకో మెడికల్ కాలేజీ.. నాలుగు జిల్లాల్లో 550 సీట్లు
- 'మన ఊరు -మన బడి'తో సమూలమార్పులు
- కోట్లాది రూపాయలతో పాఠశాలలకు కొత్త రూపు
- కార్పొరేట్‌కు దీటుగా వసతులు.. ఇంగ్లిష్ మీడియం బోధన
- సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు
- నేడు విద్యా దినోత్సవం

..మధ్యపేజీలో



శిథిలావస్థకు చేరిన భవనాలు.. ప్రహరీలు లేక ఆవరణలో సంచరించే పశువులు, పందులు.. భయంభయంగా చదువులు.. మూత్రశాలలు లేక బాలికల అవస్థలు.. వంట గది లేక మధ్యాహ్న భోజనం వండేందుకు ఇక్కట్లు.. తాగునీటి వసతి లేక తిప్పలు.. విద్యుత్ సౌకర్యం లేక తరగతి గదుల్లో చీకట్లు.. ఇలా నాడు పాలకుల నిర్లక్ష్యం, వసతుల లేమితో కుదేలైన విద్యారంగం, స్వరాష్ట్రంలో బలోపేతమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో జీవం పోసుకున్నది. కోట్లాది రూపాయల నిధులతో సకల వసతులు సమకూర్చుకొని కార్పొరేట్‌కు దీటుగా తయారైంది. 'మన ఊరు– మన బడి'తో ఎవరూ ఊహించనంతంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నది. ఇంకా ఇంగ్లిష్ మీడియంతోపాటు డిజిటల్ బోధన అందిస్తుండగా, ఏటా ఉత్తీర్ణత శాతం పెరుగుతున్నది. ఫలితంగా ఏయేటికాయేడు ప్రవేశాల కోసం పోటీ నెలకొంటున్నది. మరోవైపు ఈ తొమ్మిదేండ్ల కాలంలో పెద్ద ఎత్తున గురుకులాలస్కూళ్లు, కేజీబీవీలు, ఇంటర్, డిగ్రీ గురుకుల కాలేజీలు ఏర్పాటయ్యాయి. జూనియర్, డిగ్రీ కాలేజీల్లోనూ మౌలిక వసతులు సమకూరాయి. కొత్తగా నాలుగు జిల్లాలో వైద్య కళాశాలలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా ఉమ్మడి జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారి, కేజీ టూ పీజీ దాకా ఇక్కడే చదువుకునే అవకాశం ఏర్పడింది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవం నిర్వహిస్తుండగా, విద్యారంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులపై 'నమస్తే' కథనం..

- పెద్దపల్లి, జూన్ 19 (నమస్తే తెలంగాణ)



# రేపే కేబుల్‌బ్రిడ్జి ప్రారంభోత్సవం

- మానేరు రివర్ ఫ్రంట్ జిల్లాకే తలమానికం
- రెండురోజులపాటు వేడుకలు
- ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలి
- బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు

.. IVలో

## వ్యాపార లావాదేవీలను విస్తృతం చేయాలి

- జాతీయ బ్యాంకులకు దీటుగా సేవలందించాలి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి

.. IVలో